


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891-2844000

నవంబర్ 20-26, 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 39 | పేజీలు : 8

# అభివృద్ధి పథంలో ఆంధ్రా యూనివర్సిటీ





ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి

జాతీయ విద్యా సంస్థలతో పోటీకి ప్రత్యేక ప్రణాళిక

1000 మందికి పైగా విదేశీ విద్యార్థులకు ఏయూలో అడ్మిషన్

ఐఐసీ ర్యాంకింగ్‌లో టాప్ 5లో ఏయూకు స్థానం

శతాబ్ది ఉత్సవాలకు ప్రధాని మోడి, సీఎం జగన్‌లకు ఆహ్వానం

నాడు- నేడులో ఏయూ హస్టళ్లకు మహర్దశ

ఇంజినీరింగ్ విద్యార్థులకు స్టార్టప్‌లు, నైపుణ్య శిక్షణ

రెండేళ్లలో ఏయూను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న వీసీ

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డికి ప్రశంసల వెల్లువ

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెయిర్ ప్రొఫెసర్‌గా ఆచార్య జేమ్స్ స్టీఫెన్

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెయిర్ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నియామక ఉత్తర్వులను జేమ్స్ స్టీఫెన్‌కు అందజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫౌండేషన్ ఆంధ్రవిశ్వవిద్యాలయంతో గతంలో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూలో పూర్తిస్థాయి అంబేద్కర్ చెయిర్ ప్రొఫెసర్‌గా డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ నియమితులయ్యారు. అనంతరం ఆయన పదవీ బాధ్యతలను చేపట్టారు.

## ఎన్విరాన్‌మెంటల్ ఆడిట్‌లో ఏయూకు సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్

### అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఎన్విరాన్ మెంటల్ ఆడిట్‌లో సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్ లభించింది. దీనికి సంబంధించిన సర్టిఫికేట్‌ను అడిట్ సంస్థ ఏయూకు అందజేసింది. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి కార్యాలయంలో ఐక్యూఏసి సమన్వయకర్త ఆచార్య డి.లలిత భాస్కరి ఎన్విరాన్‌మెంటల్ ఆడిట్‌లో సాధించిన రేటింగ్ సర్టిఫికేట్‌ను అందజేశారు. అత్యధికంగా సెవెన్ గోల్డెన్ స్టార్ రేటింగ్ అందించడం జరుగుతుందని, ఏయూ తొలిసారే దీనిని సాధించి, అత్యుత్తమ ప్రమాణాలను కలిగి ఉన్నట్లు స్పష్టం చేసిందని వివరించారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవీ, పర్యావరణమార్పు(క్లైమేట్ చేంజ్)ల మంత్రిత్వ శాఖ సూచించిన ప్రమాణాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయంలో నీరు, వ్యర్థజలాల నిర్వహణ, ఇంధన వనరులు, పునరుత్పాదక ఇంధన వనరులు, గాలి నాణ్యత, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, పరిగణలోనికి తీసుకుని ఈ గుర్తింపును అందించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం 50 శాతానికిపైగా సౌరవిద్యుత్ వినియోగించడం, గాలి నాణ్యత నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండటం, ప్లాస్టిక్ రహితంగా, నో స్మోకింగ్ జోన్‌గా నిలపడం పట్ల కమిటీ సభ్యులు ఏయూను అభినందించారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం ఎన్విరాన్‌మెంటల్ అడిట్‌లో అత్యుత్తమ స్థానాన్ని పొందడం పట్ల వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఆచార్య జి.ఎం జగన్నాథ రాజు, ఆచార్య కె.బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ.9 లక్షలతో కబడ్డీ మ్యాట్ ఏర్పాటు

### ఏయూ జిమ్నాజియం ఆధునీకరణ పనులు
### రూ.9 లక్షలతో కబడ్డీ మ్యాట్ ఏర్పాటు
### ఆవిష్కరించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిమ్నాజియం క్రీడా ఆడిటోరియంలో 9 లక్షల రూపాయలు విలువ చేసే రెండు కబడ్డి కోర్టులకు సరిపడా మ్యాట్‌లను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ప్రారంబించారు. ఈసందర్భంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం లో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నామని, 9 లక్షల రూపాయలతో విద్యార్థులకు వివిధ కబడ్డీ టోర్నమెంట్‌లు నిర్వహణకు మ్యాట్ లు ఏర్పాటు చేసామన్నారు. గతంలో బాక్సింగ్ రింగ్ ఏర్పాటు చేసామని, వివిద ప్రాజెక్టులలో మరిన్ని క్రీడా సదుపాయాలు కల్పించనున్నామన్నారు. అనంతరం అంతర కళాశాలల కబడ్డీ పురుషుల పోటీల మ్యాచ్‌లను ప్రారంబించారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్ విజయమోహన్ మాట్లాడుతూ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సహాకారంతో క్రీడాకారుల ప్రోత్సాహం వలన సౌత్ ఇండియా యూనివర్సిటి, ఆల్ ఇండియా యూనివర్సిటి క్రీడలకు 80 క్రీడా జట్లు టి.ఎ. డి.ఎ తోపాటు ట్రాక్ సూట్లు ఉచితంగా ఇచ్చి క్రీడల్లో పాలోంటున్నారన్నారు. ఈసందర్భంగా వీసీ క్రీడాలకు ఇస్తున్నా ప్రోత్సాహాన్ని క్రీడాకారులు చప్పట్లుతో స్వాగతించారు. వ్యాయామ విద్యా విబాగంలో ప్రోకబడ్డికిదీటుగా కబ డ్డీ మ్యాట్‌లు ఏర్పాటు ప్రశంసనీయమని డాక్టర్ ఎల్ బి కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసుదేవరాజు, డాక్టర్ వి.ఎస్. కృష్ణాకళాశాల లెక్చరర్ ఇన్ పిజికల్ ఎడ్యుకేషన్ వి. సంధ్యారాణి, ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు, ఎ.ఎం. ఎ-ఎల్ కళాశాల లెక్చరర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నాయుడు, ఎవిఎన్ కళాశాల పిడి గోపికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఏయూలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహణ



## రాజ్యాంగ ప్రవేసిక ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏయూ న్యాయ కళాశాలవద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసారు. విద్యార్థులతో రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచి రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. భారత దేశానికి అవసరమైన సుదృఢమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషిని ప్రశంసించారు. దశాబ్ధాలు గడచినా ఆయన అందించిన రాజ్యాంగం నేటికీ దేశానికి వెన్నెముకగా నిలుస్తోందన్నారు. ప్రపంచ దేశాలకే ఆదర్శంగా ప్రజాస్వామ్య పరిపాలన సాగడానికి రాజ్యాంగమే ముఖ్య కారణమన్నారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య వి.విజయలక్ష్మి, టి.శోభశ్రీ, అంబేద్కర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్, పాలక మండలి సభ్యులు డాక్టర్ కృష్ణమంజరి పవార్,సిడిసి డీన్ ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్యులు పి.ఆర్జున్, టి.షారోన్ రాజు,టి.వెంకట కృష్ణ, ఎన్.ఏ.డి పాల్, పి.ప్రేమానందం, కె.బసవయ్య, సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, ఎన్.ఎం యుగంధర్,ఎన్.విజయ్ మోహన్, ఎస్.హరనాథ్, సీతామాణిక్యం, పల్లవి, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.





# ఏయూలో పూర్వ విద్యార్థుల సందర్శన



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో లెఫ్టినెంట్ కల్నల్ దోషెహె వై సెమా(రిటైర్డ్) నాగలాండ్ మాజీ మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ అభివృద్ధిని ప్రశంసించారు. వర్సిటీ పర్యావరణ, ప్రాముఖ్యత కల్పించడంతో పాటు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో ఆంధ్రా యూనివర్సిటీ సుందరంగా కనిపిస్తుందని ప్రశంసించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయనకు వర్సిటీ ప్రగతిని, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఇంటర్‌నేషనల్ అఫైర్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్ ఇ.ఎన్ ధనుంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా ఆంద్రా యూనివర్సిటీ లోని లా కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, ఏయూ ఈసీ మెంబర్లు ఆచార్య శోభశ్రీ, ఆచార్య కె.ఎం పవార్, ప్రిన్సిపాల్ ఆచార్య విజయలక్ష్మి, స్టూడెంట్ అఫైర్ డీన్. ఆచార్య ఎన్. విజయమోహన్, ఇన్ ఛార్జి రిజిస్ట్రార్ ఎన్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




# ఏయూ లో చదవడం సంతోషం

## గుంటూరు వెంకట నాగేశ్వర శాస్త్రి

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్

ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థులను ఎంతో మంది మేధావులను ప్రపంచ వ్యాప్తంగా సమాజానికి పరిచయం చేసింది. వారు ఉన్నత ఉద్యోగాల్లోను రాజకీయ ప్రముఖులగాను, శాస్త్రవేత్తలుగాను, వ్యాపార వేత్తలుగాను, సామాజిక సేవకులుగాను పేరు ప్రఖ్యాతులు సంపాదించి మంచి ప్రతిభా వంతులుగా ఎదిగారు. అటువంటి వారిని ఏయూ లుక్స్ వారం వారం పరిచయం చేస్తుంది.ఆంధ్రాయూనివర్శిట 1969లో సివిల్ ఇంజనీరింగ్ లో డిగ్రీ చదివిన గుంటూరి వెంకట నాగేశ్వర శాస్త్రి తో గురించి ఈ వారం పూర్వ విద్యార్థితో ఒకమాట

**జి.వి. నాగేశ్వర శాస్త్రీగురించి**

ఆంధ్రవిశ్వవిద్యాలయం లో సివిల్ ఇంజనీరింగ్ 1969 లో చదివిన జి.వి. నాగేశ్వరశాస్త్రీ బ్యాచిలర్ డిగ్రీ ని అందుకున్నారు. సర్టిఫికేట్ వచ్చిన వెంటనే ఫిబ్రవరి 1970లో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్ మెంట్ ( రోడ్లు మరియు భవనాలు )లో సివిల్ ఇంజనీరింగ్ ప్రాధమికంగా ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేసారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కేడర్ నుంచి ఇంజనీర్ ఇన్ చీఫ్ స్థాయి వరకు వివిధ సామర్ధ్యాలను కల్గి ఉన్నారు. ఎపి స్టేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్, కార్పోరేషన్, ఎపి స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్, ఎపి స్టేట్ హెల్త్ అండ్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ కి వివిధ స్పెషల్ గా డిప్యూటేషన్ పై వెళ్లి ఎంతో ప్రణాళికా బద్దంగా పనిచేసారు.

విశాఖపట్నం బీచ్ రోడ్డు ఏర్పాటు, ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ సహాకారంలో విశాఖపట్నం నుంచి అనకాపల్లి వరకు నాలుగు లైన్ల హైవే రోడ్డు లో పనిచేసారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రదేశాలలో నూతన రోడ్లు , వంతెన కట్టడాలపై విజయవంతంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు. ఆలాగే వివిధ ప్రభుత్వ భవనాలు, ఆసుపత్రులు పాఠశాలలు, జైళ్ల నివాస గృహాలు, పోలీస్ స్టేషన్లు భవనాలు నిర్మాణాల్లో విజయవంతంగా పనిచేసారు. న్యూఢిల్లీ సెక్రటేరియట్, అసెంబ్లీ, రాజ్ భవన్ ఎపి గెస్ట్ హౌస్ నిర్వహణ గురించి ప్రత్యేకంగా పనులు నిర్వహించారు. ఆసియా క్రీడలకు స్టేడియం పనులు నిర్వహణ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో బాగంగా గణేష్ నిమజ్జనం, గోదావరి పుష్కరాలు, సమ్మక్క సారక్క జాతర తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విశాఖపట్నం అరిలోవలో ఆధునికమైన వసతులతో జైలు నిర్మాణం, కడపలో పదకుండు వందల పడకల వైద్యశాల నిర్మాణం కూడా ఇంజనీర్ నాగేశ్వరరావు శాస్త్రీ ఆధ్వర్యంలో జరిగాయి. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు నిర్మాణం, పలు రెసిడిన్షియల్ పాఠశాలల భవనాల నిర్మాణాలు, ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, జైళ్ల హై సెక్యూరిటీ సెల్స్ షెల్టర్లు, బస్ డిపోలు, నాణ్యమైన వంతెన నిర్మాణాలు చేసారు. పలు బవనాలు నిర్మాణాల నియంత్రణల తనిఖీలలో కూడా పాల్గోన్నారు. ఇండియన్ రోడ్ కమిటి స్ భ్యులుగాను, రహాదారి నిర్ధేశాలను రూపోందించే కమిటీలలో ఉన్నారు. ఎపి ప్రభుత్వానికి టెండర్ కమిటీ సభ్యుడు సాలార్జంగ్ మ్యూజియం నిర్వహణ కమిటీలో కూడా సభ్యులుగా పనిచేసారు. రోడ్లు భవనాల శాఖ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారు.



గుంటూరు వెంకట నాగేశ్వర శాస్త్రి
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల
రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్

### పలు మెరిట్ సర్టిఫికేట్లు

పదవీ విరమణ 2006లో జరిగిన నేపధ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేతులు మీదుగా మెరిటోరియస్ సర్వీస్ సర్టిఫికేట్ అందుకున్నారు.

# నేరేడు ఆకుల్లో ఔషధగుణాలపై ఫార్మసీ విద్యార్థుల అధ్యయనం



**మధుమేహం, కాన్సర్ నివారణగా ఉపయోగపడతాయని గుర్తింపు**
**ఉపయుక్తంగా నిలచే ఫ్లావినాయిడ్స్‌ను గుర్తించిన విద్యార్థులు**
**విద్యార్థులను అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మశీ కళాశాల బి.ఫార్మశీ నాల్గవ సంవత్సరం విద్యార్థులు సమాజ ఉపయుక్తంగా ప్రాజెక్టును నిర్వహించారు. తమ ఏడవ సెమిష్టర్‌లో ప్రాక్టీస్ స్కూల్ లో భాగంగా ఒక ప్రత్యేక అంశంపై ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు శాస్త్రీయ అధ్యయనం చేసి ఫలితాలను విశ్లేషించడం జరుగుతుంది. సమాజ ఉపయుక్తంగా తమ అధ్యయనం ఉండాలనే ఉద్దేశంతో విభాగ ఆచార్యులు, పాలక మండలి సభ్యులు డాక్టర్ ఏ.కృష్ణ మంజరి పవార్ పర్యవేక్షణలో విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు నేరేడు ఆకుల్లో ఔషధ గుణాలపై అధ్యయనం జరిపారు. తమ పరిశోధనలో భాగంగా రెండు రకాల ఫ్లావనాయిడ్స్ ఉంటాయని గుర్తించారు. దాదాపుగా 50 గ్రాముల నేరుడు ఆకుల పొడిలో కొర్సిటిన్ 0.342 మైక్రో గ్రాములు, రూటిన్ 1.397 మైక్రో గ్రాములు ఉండటం గమనించారు. ఈ రెండు ఫ్లావనాయిడ్స్ డయాబెటిక్, కాన్సర్ నియంత్రణలో ఉపకరిస్తాయి. విభాగంలో ఉన్న హై పెరఫార్మెన్స్ థిన్ లేయర్ క్రొమెటోగ్రఫీ ఎక్విప్‌మెంట్ (హెచ్‌పిటిఎల్‌సి) పరికరం ఉపయోగించి విశ్లేషణ చేసారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న విభాగ విద్యార్థులు నందిని, శ్రీదేవి, అనూష, కళ్యాణ్ రాజ్, సుశిత శ్రీ,శిరీషలను అభినందించారు. సమాజ ఉపయుక్త అంశాలపై అధ్యయనం చేయడం పట్ల విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటి అధ్యయనాలు మరిన్ని జరగాలని సూచించారు.

# బీఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్‌గా ఆచార్య జేమ్స్ స్టీఫెన్ బాధ్యతలు



**అభినందించిన ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, ఈసీ మెంబర్ ఆచార్య శోభశ్రీ తదితరులు**

ఏయూ న్యూస్, నవంబంర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఏర్పాటైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెయిర్ ప్రొఫెసర్‌గా డాక్టర్ ఎం.జేమ్స్ స్టీఫెన్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం ఆయన అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేమ్స్ స్టీఫెన్‌ను రెక్టార్ ఆచార్య కె.సమత, ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్ ఆచార్య టి.శోభశ్రీ, డీన్‌లు ఆచార్య టి.షారోన్ రాజు, ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఎన్.విజయమోహన్, డాక్టర్ శాంతారాం, డాక్టర్ ఎం.కళ్యాణ్ తదితరులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆచార్య జేమ్స్ స్టీఫెన్ కంప్యూటర్ సైన్స్ సిస్టమ్స్ ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ అందుకున్నారు. ఆయన 12 పేటెంట్‌లు, రెండు కాపీరైట్‌లను కలిగి ఉన్నారు. ఆయన ఇప్పటి వరకు 50కిపైగా పరిశోధన పత్రాలను జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురించారు. ఆయన 2018లో అమెరికాకు ది ఇండియన్ హయ్యర్ ఎడ్యుకేషన్ నాలెడ్జ్ డెలిగేషన్‌లో సభ్యునిగా పాల్గొన్నారు. అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలైన ఎంఐటీ, హార్వర్డ్, న్యూ యార్క్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా తదితర విశ్వవిద్యాలయాలు సందర్శిచంఆరు. డ్యూక్స్ రీసెర్చ్ ఫెల్ స్కాలర్‌షిప్ అవార్డ్‌ను అందుకున్నారు. ఇటీవల ఆయన అమెరికాలోని పర్డ్యు యూనివర్సిటీని సందర్శించారు.

# ఎ.యు.జనాభా పరిశోధనకేంద్రానికి ఆర్థిక వనరులు సమకూర్చిన కేంద్రఆరోగ్య మంత్రిత్వశాఖ

**ప్రసీడింగ్స్ అందజేసిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి**



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్రెడ్డి సహాయసహకారాలతో ఎ.యు.జనాభా పరిశోధన కేంద్రం (పాపులేషన్ రీసెర్చ్ సెంటర్) లో వసతులు మెరుగు పరుచుట కు ఆవిభాగపు ఫండింగ్ ఏజెన్సీ స్టాటిస్టిక్స్ డివిజన్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం, అవసరమైన ఆర్థిక వనరులు సమకూర్చారు. పరిశోధన కేంద్రంలో మెరుగైన వసతులు కల్పించేందుకు సెంటర్ హానరరీ డైరెక్టర్ ఆచార్య బి.మునిస్వామి స్టాటస్టిక్ డివిజన్(పి.ఆర్.సి) హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ఆరోగ్యంమంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వంతో మాట్లాడి వారి ద్వారా నాన్ రికరింగ్ గ్రాంట్ - ఇన్ ఎయిడ్ పేరుతో ఆఫీస ఎక్విప్‌మెంట్ సమకూర్చుకునేందుకు 2022-23 ఆర్థికసంవత్సరానికి గాను రూ.5లక్షలు సమకూర్చారు. కాగా, ఆరోగ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమకూర్చిన ఈ నిధులతో 2 హెచ్.పి. డెస్క్ టాప్ కంప్యూటర్‌లు, 3 కెనాన్ ఎల్.బి.పి.ప్రింటర్లు, 1 బెన్యుక్ ప్రొజెక్టర్, 3 ఆఫీస్ అండ్ సిస్టం ఉడెన్ టేబుల్స్ 3 జీ.హెచ్.ఆర్.సి. మోడల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్లు, 1 నెల్‌ట్రోస్ ఉడెన్ ఎగ్జిక్యూటివ్ టేబుల్, 1 ఎల్.పి.మోడల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్, తదితరాలు జి.ఎఫ్.ఆర్ - 2017, గూడ్స్ ప్రొక్యూర్‌మెంట్ మాన్యువల్ - 2017 ను అనుసరించి జెమ్ పోర్టల్ ద్వారా సమకూర్చుకోవాలని సూచించారు. అదే విధంగా గతంలో కూడా 2020-21 ఆర్థికసంవత్సరానికి గాను రూ.. 7,72,096లు అందించినట్లుగా తెలియజేశారు. పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ హానరరీ డైరెక్టర్, స్టాటస్టిక్ విభాగాధిపతి ఆచార్య మునిస్వామి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రా యూనివర్సిటీలో 1978వ సంవత్సరంలో ప్రారంభించిన జనాభా పరిశోధన కేందం్ర నాటి నుంచి నేటి వరకూ భారత దేశ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అందిస్తున్న వైద్యసేవల పై పరిశీలన చేస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వానికి నివేదికలు అందించడమే కాకుండా మాతా-శిశు సంరక్షణ, కౌమారం బాల-బాలికలు, యువజనులు, వయోజనులు, వృద్ధులు, ఇతర ప్రజారోగ్యసమస్యలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఆరోగ్య కార్యక్రమాలు, పథకాలపై అనేక పరిశోధనలు చేసి ఆయా ప్రభుత్వాలకు నివేదికలు అందిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న 18 జనాభా పరిశోధన కేంద్రాలలో ఆంధ్రయూనివర్సిటీ, విశాఖపట్నం జనాభా పరిశోధన కేంద్రం ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. ఈసందర్భంగా ఎ.యు. జనాభా పరిశోధన కేంద్రం హానరరీ డైరెక్టర్, సిబ్బంది విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్రెడ్డికి, రెక్టార్ ఆచార్య కె.సమత కు, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు, డీన్ - రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆచార్య కె.బసవయ్యకు, ఇతరయూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఈ వారం డాక్టరేట్లు

### కంప్యూటర్ సైన్స్ సిస్టమ్ ఇంజనీరింగ్‌లో జోగేశ్వరరావుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్ ఇంజినీరింగ్‌లో బైపిల్లి జోగేశ్వరరావుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య మద్దాలి సురేంద్ర ప్రసాద్ బాబు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈయనకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి జోగేశ్వరరావుకు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

### ఫార్మసీ సైన్స్ విభాగంలో ప్రతాప్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఫార్మసీ సైన్స్ విభాగంలో ఎస్. నాగార్జున హరిప్రతాప్‌కు డాక్టరేట్ లభించింది. ఆచార్య జె. విజయరత్న, ఆచార్య కె.వి.రమణమూర్తి పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నాగార్జున హరిప్రతాప్‌కు పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

### బయో కెమిస్ట్రీ విభాగంలో గంగరాజుకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, నవంబర్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ విభాగంలో రాపాక గంగరాజుకు డాక్టరేట్ లభించింది. ఆచార్య టి. రాఘవరావు పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను గంగరాజుకు డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పీహెచ్‌డీ ప్రొసీడింగ్స్ అందజేసి, అభినందించారు.

# ఏయూ అభివృద్ధిపై పూర్వ విద్యార్థి అభినందనలు



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం సాధిస్తున్న అభివృద్ధి తనకెంతో ఆనందాన్ని ఇస్తుందని ఏయూ పూర్వ విద్యార్థి అమెరికాలోని స్టేట్ ఆటో ఇన్సూరెన్స్ కంపెనీల డేటా ఇంజినీరింగ్ ఉపాధ్యక్షుడు వెంకట సాయి కూసుమంచి అన్నారు. నవంబర్ 23న ఆయన ఆయన ఏయూను సందర్శించారు. ఏయూలో పలు విభాగాలను పరిశీలించిన అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూసుమంచి మాట్లాడుతూ తాను విద్యార్థి దశలో ఆంధ్ర విద్యాలయంలో గడిపిన రోజులను నెమరు వేసుకున్నారు. తన అభివృద్ధికి ఏయూలో చదువు, ఇక్కడి ఆచార్యులు ఎంతగానో సహకరించారని తెలిపారు. భవిష్యత్తు సమాజానికి ఉపయుక్తంగా నేటి తరాన్ని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడం లక్ష్యంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డితో ఇతర అధికారులు చేపడుతున్న కార్యక్రమాలను కూసుమంచి ప్రశంసించారు. విద్యాలయం విద్యార్థులను ఆవిష్కర్తలుగా, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దే దిశగా ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్, స్టార్టప్ కేంద్రాల ప్రగతిని వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నుంచి అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలకు ధీటుగా దార్శినిక ఆలోచనలతో ఏయూని అభివృద్ధి చేస్తున్న విధానం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ విశ్వ విద్యాలయం పూర్వ విద్యార్థిగా తనకు వర్సిటీ ప్రగతి ఆనందాన్ని అమితమైన సంతృప్తిని అందిస్తోందన్నారు.

# ప్రతిభావంతులు ఆచార్య బి.ఆర్. రావు



**ఘనంగా ఆచార్య బి.ఆర్.రావు జయంతి వేడుకలు**
**ముఖ్య అతిథిగా పాల్గొన్న రెక్టార్ ఆచార్య కె. సమత**

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విశ్రాంత ఆచార్యులు బి.రామచంద్రరావు జయంతిని ఈ రోజు భౌతిక శాస్త్ర విభాగంలో నిర్వహించారు. ముందుగా విభాగం వద్ద ఏర్పాటు చేసిన బి.ఆర్. రావు విగ్రహానికి రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ భౌతిక శాస్త్ర విభాగ ప్రతిష్టను ఇనుమడింప చేయడంలో బి.ఆర్. రావు కృషి నిరుపమానమన్నారు. ఆయన చూపిన మార్గంలో నేటికీ నడచుకోవడం జరుగుతోందన్నారు. ఆచార్య బి.ఆర్ రావు పేరుతో స్మారకోపన్యాసం ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ భట్నాగర్ అవార్డును సాదించి, రాజ్యసభ సభ్యునిగా, యూజీసీలో ఉన్నత స్థానాలను ఆయన అధిరోహించారన్నారు. నేటి తరానికి స్ఫూర్తిని ఇచ్చే విధంగా ఆయన జీవితాన్ని తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యోగులు మల్లీడు రాంబాబు, వీర కుమార్, సాయి బలరాం, పక్రాష్, బాబూరావు, శ్రీను, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కెమికల్ ఇంజినీరింగ్ పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ మీట్




ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజ్ కెమికల్ ఇంజనీరింగ్ బ్యాచ్ 1967-1972 పూర్వ విద్యార్థుల గోల్డెన్ జూబ్లీ మీట్ కెమికల్ ఇంజినీరింగ్ విభాగంలో ప్రొఫెసర్ బి. సాంబి రెడ్డి గారు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్ ప్రొ.పి.శ్రీనివాసరావు ప్రసంగించారు. రిటైర్డ్ ప్రొఫెసర్లతో సమయాన్ని పంచుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ప్రొఫెసర్ ఎస్ సర్వేశ్వరరావు, ప్రొఫెసర్ సి వి రాఘవయ్య, ప్రొఫెసర్ ఎ రవి ప్రసాద్, ప్రొఫెసర్ కె వి రావు, ప్రొఫెసర్ విఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రొఫెసర్ డి సుబ్బారావు, ప్రొ. ఎం.ఎన్. రావు, ప్రొఫెసర్ ఎస్. సుబ్బారావు, డాక్టర్ పి.వి.గోపాల్ సింగ్, ఈఆర్ ఏ.జె. రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు.

## సిటిజన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సర్వేపై

# ఏయూలో 5రోజుల శిక్షణ



ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫార్మసి కళాశాల సమావేశ మందిరంలో సిటిజన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సర్వే కు సంబంధించి 5 రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బీసీడిఇ( బోర్డ్ ఫర్ కమ్యూనిటీ డవలప్‌మెంట్), ఉన్నత విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తొలిరోజు శిక్షణలో బీసీడీఇ ఛైర్మన్ నేదురమల్లి రామ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అర్బన్‌లో నివసిస్తున్న యువత ఆలోచన విధానం వారి ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వం నుండి వారు ఏం కోరుకుంటున్నారు. అనే విషయం తెలుసుకొనేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపకురిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యారంగం ద్వారా యువతకు మెరుగైన జీవనోపాది కల్పిస్తూ యువతను ఆవిష్కర్తలుగా, వ్యాపార వేత్తలుగా తీర్చుఇ దిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విశ్వ విద్యాలయాల విద్యార్థులు, వివిధ కళాశాలలకు సంబంధించిన విద్యార్థులకు 5 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు ఇటు విద్యావంతులైన యువతకు, అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి యువత అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని, మనమందరం ముఖ్యమంత్రి ఆశయాలను సాధించేందుకు మనవంతు కృషి చేయాలన్నారు. అనంతరం ఆచార్య ఎన్ఎడి పాల్ మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ద్వారా వివిధ విశ్వ విద్యాలయాలలోని విద్యార్థులు, పరిశోధకులుగా ఉన్న 100 మందికి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. వీరు అర్బన్ ప్రాంతంలో నివశిస్తున్న యువత, వారి కుటుంబ సభ్యులను నేరుగా కలసి మాట్లాడుతారన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో సెంటర్ ఫర్ పాలసీ రిసెర్చ్(సి.పి.ఆర్(ఢిల్లీ)) నుండి నీలాంజని సర్కార్, ఇండస్ యాక్షన్(ఢిల్లీ) నుండి తరుణ్‌లు పాల్గొని పూర్తి స్థాయిలో శిక్షణ ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.డి.ఇ సీఈఓ(ఏపీ) ఆచార్య దేవకుమార్, ఆచార్య పార్థ మహోపాధ్యాయ తదితరులు పాల్గొన్నారు.

# భావ వ్యక్తీకరణకు భాష ముఖ్యం

**ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత**



ఏయూ న్యూస్, నవంబర్ : భావ వ్యక్తీకరణకు భాష ముఖ్యమని ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఉపాధ్యాయుల పనశ్చరణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రెక్టార్ ఆచార్య కె.సమత మాట్లాడుతూ ఏ శాస్త్రాలను బోధించే వారైనా వారి బోధన పటిమ వారి భాషా పరిజ్ఞానంపై ఆధారపడి ఉంటుందన్నారు. భాషపై పట్టు సాధించడం వలన విద్యార్థులకు పాఠ్యాంశాలను అర్థవంతంగా బోధించడం సులభతరమవుతుందన్నారు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం నిరంతరణ శిక్షణ తరగతులు నిర్వహిస్తూ దేశం లోని ఉత్తమ హెచ్ఆర్‌డిసి కేంద్రంగా నిలిచింది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్.డి.సి కేంద్రం డైరెక్టర్ ఆచార్య ఎన్ఎడి పాల్, సీడీసీ డీన్ ఆచార్య ఎన్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ ఆధీనంలోకి రూ.250 కోట్ల భూమి





**వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ఏయూ ఉద్యోగులు, అధికారులు సర్వత్రా ప్రశంసలు**

**60 ఏళ్లుగా ఆక్రమణలలో ఉన్న ఏయూ భూములు**

**వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చొరవతో ఏయూ ఆధీనం**

**త్రీ టౌన్ పోలీసు స్టేషన్ నుండి పోలమాంబ ఆలయం వరకూ**

**2.8 ఎకరాల ల్యాండ్ బ్యాంక్ స్వాధీనం**

**సరిహద్దులు నిర్ణయించి ప్రహరీ నిర్మాణంతో ఆక్రమణలకు చెక్**

**ఏయూన్యూస్,నవంబర్ :** అన్యాక్రాంతమైన భూములను ఆంధ్రా యూనివర్సిటీ తిరిగి స్వాధీనం చేసుకుంది. ఆ భూముల్లో నిర్మించిన దుకాణాలను తొలగించి, కబ్జా చేసిన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఏయూ స్థలం ప్రహరీ గోడను పగుల తీసి ఆక్రమించి షెడ్లు నిర్మించిన వారి వద్ద ఆ స్థలానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేవు. చాలా కాలంగా ఆక్రమణలకు గురైన విలువైన ఏయూ భూములు స్వాధీనం చేసుకోవడం పట్ల నగర పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏయూ పూర్వ విద్యార్థులు, పరిశోధకులు, విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు నగర పౌరులు దీనిని స్వాగతిస్తున్నారు. విశాఖ ఆంధ్రా యూనివర్సిటీ పాత సీబీఐ జంక్షన్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ సువిశాలమైన భూమి ఉంది. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారికి ఆనుకొని ఉన్న విలువైన స్థలాన్ని కొందరు ఆక్రమించి అనధికారంగా దుకాణాలను ఏర్పాటు చేసుకున్నారు. కారుషెడ్లు, వివిధ దుకాణాలు, టీ పాయింట్లు, టిఫిన్ సెంటర్లు నిర్వహిస్తూ అద్దెలు వసూలు చేసుకుంటున్నారు. గతంలో ఇక్కడ విచ్చల విడిగా ఆక్రమించుకొని ఇటువంటి వ్యవహారలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఏయూ అధికారులు మరో సారి జీవీఎంసీకి ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాలను అక్టోబర్ 31న తొలగించారు. పెద వాల్తేరు పోలమాంబ ఆలయానికి ఆనుకొని ఏయూకు 2.8 ఎకరాలు భూమి ఉంది. 1941లోనే దీనిని నిర్ణీత రుసుము చెల్లించి కొనుగోలు చేసింది. కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం అప్పటి నుంచి ఆభూమి ఏయూ స్వాధీనంలోనే ఉంది. టౌన్ సర్వే రిజిస్టర్ ప్రకారం ఈ భూములు ఏయూకు చెందినవేనని 1989 నాటి అడంగల్ కాపీలు ఏయూ వద్ద ఉన్నాయి. 1992లో ఈ స్థలాన్ని ఆక్రమించుకోవడానికి ప్రయత్నించిన కొందరు కోర్టుకు వెళ్లగా స్పెషల్ కోర్టు ఏయూకు అను కూలంగా తీర్పు ఇచ్చింది. 1993 ఫిబ్రవరి 16న తహసీ ల్దార్ స్వయంగా ఇక్కడ ఉన్న తాటాకు ఇళ్లను తొలగించారు. ఆక్రమణదారులైన కుందం అప్పారావుతో పాటు, మరో 13 మంది నుంచి భూమిని స్వాధీనం చేసుకొని ఖాళీ స్థలాన్ని ఏయూకు అప్పగించారు. దీనిపై ఏయూకు సర్వహక్కులు ఉన్నాయంటూ తహసీల్దార్ ఏయూకు లిఖిత పూర్వకంగా ఉత్తర్వులు ఇచ్చారు. పెట్రోలు బంక్ నుంచి పోలమాంబ ఆలయం వరకూ రహదారి విస్తరణకు ఏయూకు చెందిన ఈ స్థలం నుంచే కొంత భూమిని జీవీఎంసీకి అప్పగించింది. దీనికి పరిహారంగా ఏయూకు జీవీఎంసీ ప్రత్యామ్నాయ భూమిని సైతం ఇచ్చింది. అందులోనే ఏయూ అంతర్జాతీయ విద్యార్థినులకు హాస్టల్ సముదాయాన్ని నిర్మించింది.



ఆంధ్రవిశ్వ విద్యాలయం స్థలాలు కాపాడిన ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి అభినందనలు 2.8 ఎకలాలు పోలమాంబ గుడి నుంచి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ వరకు ఆక్రమణ జరిగాయని తాను సెనేట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని లేవనెత్తాను , ఆక్రమిత భూములన్నింటిని కూడా వెనక్కి రప్పించాలన్నదే నా అభిప్రాయం కూడా, ఇన్నాళ్లకు ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రసాదరెడ్డి వందలకోట్ల విలువైన భూములు వెనక్కి తీసుకురావడం ప్రశంసనీయం. వర్సిటి భూములు వెనక్కి రప్పించిన ఘనత వీసీ ప్రసాదరెడ్డికే దక్కుతుంది. ఇంతవరకూ ఏ వీసీ కూడా సాహసించలేదు. వండర్ ఫుల్ జాబ్.

– ఓ నరేష్ కుమాం,
సింబయాసిస్
టెక్నాలజింగ్ పాట్నర్,

ఆంధ్రా యూనివర్శిటి ప్రగతి పదంలో నడిపిస్తున్న వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, డైనమిక్ వైస్ చాన్సలర్ అని చెప్పవచ్చు. ఆచార్య ప్రసాదరెడ్డి ఆయాంలో 250 కోట్లు విలువ చేసే స్థలం కాపాడి వర్సిటి అదీనంలోకి తెచ్చారు. ప్రభుత్వ సహాకారంతోముందుకు వెళుతూ 2.8 ఏకరాలు స్థలం కాపాడడం సాహాసోపేతమైన చర్య. ప్రతి ఏడాది సంవత్సరాంతరపు సమావేశాల్లో వర్సిటి స్థలాలు పై ఒక నివేదిక ఉండాలి, ఎక్కడ స్థలం ఉంది, భవనాలు ఎక్కడ ఉన్నాయి. ఆ భవనాలు పనిచేస్తున్నాయా లేదా అనే విషంపై చర్చ జరగాలి. అప్పుడే వర్శిటి అదికార్లులకు తెలుస్తుంది. ఏది ఏమైనా వర్సిటి స్థలం పరిరక్షించడం మంచి పరిణామం.

డాక్టర్ తిమ్మారెడ్డి
ఆంధ్రవిశ్వవిద్యాలయం,
పూర్వ ఆచార్యులు



ఆంధ్ర విశ్వవిద్యాలయం భూముల పరి రక్షణ లో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి తీసుకున్న నిర్ణయం ఎంతో కీలకమైంది. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు. విశ్వ విద్యాలయం భూములు గత 65 ఏళ్లుగా ఆక్రమణల్లో ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకొని పరిరక్షించారు. పోలమాంబ గుడి నుంచి పోలీస్ స్టేషన్ వరకు ఆక్రమణకు గులైన ఏయూ భూములు రప్పించి అక్కడ రెండు వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చేయడం చాల సరియైన నిర్ణయం.ఏది ఏమైనా ఇది సాహాసోపేతమైన నిర్ణయం, ఎవ్వరు చేయలేరు. వర్శిటి స్థలాలు ఆక్రమణదారులనుంచి విడిపించడం మంచి నిర్ణయం.

స్పోర్ట్స్ ఆఫీసర్ ఐఐపిఇ,
విశాఖపట్నం



ఆంధ్ర విశ్వవిద్యాలయం భూములు వెనక్కు తీసుకు రావడం వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డికే చెల్లింది. రూ.250కోట్ల విలువ చేసే ఏయూ భూమిని ఆక్రమణ దారులనుంచి రప్పించి వర్సిటికి ఎంతో మేలు చేకూర్చారు. ఇలాంటి సాహాసోపేతమైన నిర్ణయం ఎవ్వరు చేయలేరు. గతంలో వీసీ సింహాద్రి చాలా వరకుట్రై చేసారు. కాని అవ్వలేదు. ఇప్పుడు వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారు వర్సిటి భూములు రప్పించి రాబోయే తరాల విద్యార్థులు చదువు కునేందుకు మేరు చేసిన వారు అయ్యారు. విశాఖపట్నంలో ఉన్న ఏయూ భూములు ఆక్రమించడం చాలా పోరపాటు, ఈ భూములు రక్షించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వారికి దన్యవాదాలు.

డి. సాంసన్ ఏయూ ఉద్యోగి

ఆంధ్రా యూనివర్సిటి స్థలాలు కాపాడిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి అభినందనలు, ఇది సాహాసోపేతమైన చర్య, 2.8 ఎకరాలు విశాఖలో ఉంటే కోటీశ్వరులు అలాంటి భూమిని కబ్జా కోరలనుంచి కాపాడారు. ఇక్కడ క్రీడా స్థలం కూడా ఏర్పాటు చేసారు. అయితే రోడ్డు ఇరువైపుల భవనం ఏర్పాటు చేస్తే చాలా వరకు స్థలం ఉంది. ఈ స్థలం నుంచి భ వన నిర్మాణం చేపట్టాలి, గత 60ఏళ్లునుంచి ఈ స్థలం ఆక్రమణలకు గురవుతూనే ఉంది.పూర్వ వీసీ ఆచార్య సింహాద్రి వారు చాలా వరకు ఈ స్థలాలు గురించి పోరాటం చేసారు. కాని చివరకు చేయలేని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు ప్రభుత్వ సహాకారంలో 250 కోట్ల రూపాయలు విలువ చేసే స్థలం కాపాడిన వర్సిటికి ఎంతో మేలు చేకూర్చిన వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వారికి ధన్యవాదాలు



బి. రామచందర్ ,
పూర్వ ఏయూ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు,
ఆంద్రాయూనివర్సిటి.

ఆంధ్ర విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఎవరూ చేయలేని సాహసం చేసి, ఆక్రమణలలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం ప్రశంసించదగ్గ విషయం. వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, డైనమిక్ వైస్ ఛాన్సలర్గా అభివర్ణించారు. పోలమాంబ గుడి వద్ద నుండి త్రీ టౌన్ పోలీసు స్టేషన్ వరకూ ఆక్రమణ దారుల నుంచి వర్సిటీ భూమిని తీసుకొని కోట్లాది రూపాయల ఆస్తులను స్వాధీనం చేసుకోవడం వలన వర్సిటీ ఎంతో మేలు జరిగింది. రాబోయే తరాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో భవన సదుపాయం కల్పించేందుకు ఈ భూములు ఎంతో అవసరమని అనకాపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రతినిధి సత్యనారాయణ పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి ఆక్రమణలలో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడం పట్ల వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి గారికి క్రీడా అసోసియేషన్ తరపున అభినందనలు తెలుపుతున్నాను.



–పి. సతీష్, క్రీడాకారుడు

# పురుషుల కబడ్డీ పోటీలు ప్రారంభించిన రిజిస్ట్రార్

ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషుల కబడ్డీ పోటీలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ప్రారంబించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కబడ్డీ లో 39 క్రీడా జట్లు హాజరు కావడం పట్ల క్రీడాకారులను అబినందించారు. అనంతరం కళాశాలల కబడ్డీ పురుషుల పోటీల్లో ప్రతిభ సాదించిన వారు సౌత్ ఇండియా పోటీలకు ఎంపిక వుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, వివిధ కళాశాలల పిడిలు పాల్గోన్నారు.

## విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఇ.సి మెంబర్ జేమ్స్ స్టీఫెన్

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇండోర్ స్టేడియంలో ఆదివారం పురుషుల కబడ్డీ పోటీలు ముగిసాయి. ఈపోటలకు ముఖ్యఅతిథిగా ఏయూ ఇసి మెంబర్ జేమ్స్ స్టీఫెన్ ముఖ్యఅతిథిగా పాల్గోని క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసారు. పురుషుల కబడ్డీ పోటీల్లో ప్రధమ స్థానంలో సమతా కళాశాల, ద్వితీయ స్థానంలో బి.వి.కె కళాశాల, తృతీయ స్థానంలో న్యూస్ డిగ్రీ కళాశాల, నాల్గవ స్థానంలో డాక్టర్ వి.ఎస్. కృష్ణా కళాశాల నిల్చాయి. బహుమతి పధ్రానంలో ఏయూ వ్యాయామ విద్యా విబాగం హెడ్, డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయమోహన్ తదితర కళాశాలల పి.డి. పాల్గోన్నారు.

## ఏయూ హాకీ ఉమెన్ సౌత్ ఇండియా యూనివర్శిటి జట్టు ఎంపిక

ఆంధ్రవిశ్వవిద్యాలయం హాకీ సౌత్ ఇండియా యూనివర్శిటికి మహిళల హాకీ పురుషుల, మహిళల జట్టు ఎంపిక ఆదివారం ఏయూ క్రీడా మైధానంలో జరిగింది. ఈ ఎంపికలను ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్ విజయమోహన్ పాల్గోని పోటీలను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వాసుదేవరాజు, ఐఐపిఇ స్పోర్ట్స్ ఆఫీసర్ బి. వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎల్ బి కళాశాల వ్యాయామ విద్యా విబాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మణరెడ్డి, డాక్టర్ వాసుదేవరాజు తదితరులు పాల్గోన్నారు.





































## ఆంధ్రా యూనివర్సిటీలో హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచి ఏర్పాటు

ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వ విద్యాల యం పరిపాలన విభాగం వద్ద హెచ్‌డిఎఫ్‌సి స్మార్ట్ బ్యాంకింగ్ లాబీని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నవంబర్ 26న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ బ్యాంకు ఏయూలో ఏర్పాటు చేయడం వలన విద్యార్థులకు, ఉద్యోగులకు బ్యాంకు సేవలు మరింత అందుబాటులోకి వస్తుంద న్నారు. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆంధ్రా బ్యాంకు, ఇండియన్ బ్యాంకు వర్సిటీలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ స్మార్ట్ బ్యాంకింగ్ అధికారులు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ ఏయూ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ మహమ్మద్ ఖాన్ ఏయూ అధికారులు పాల్గొన్నారు.

# ఫార్మసీ విద్యార్థులకు వీసీ అభినందనలు






ఏయూ న్యూస్, నవంబర్ : ఏయూ. కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నవంబర్ 19న ఏయూ అంబేద్కర్ అసెంబ్లీ హాల్‌లో 2016-2022 బ్యాచ్ ఫార్మా డి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు 2016-2022 బ్యాచ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికేట్లను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చేతులమీదుగా ఫార్మా డి విద్యార్థులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఇసి మెంబర్ డాక్టర్ ఎ. క్రిష్ణమంజరి పవార్ విద్యార్థులు పాల్గొన్నారు.









































# ఏయూలో 3 చైర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు

ఏయూ న్యూస్, నవంబర్ : విశ్వవిద్యాలయాలు పరిశోధనలకు వేదికగా నిలుస్తవయి. సాధారణ బోధనకు భిన్నంగా విద్యార్థులను విభిన్న రంగాలలో ఆవిష్కర్తలుగా, పరిశోధకులుగా తీర్చిదిద్దే వేదికగా విశ్వవిద్యాలయాలను చెప్పవచ్చు. ఈ మహత్తర బాధ్యతను ఆంధ్రవిశ్వవిద్యాలయం సమర్ధవంతంగా నిర్వహిస్తోంది. విభాగాలలో జరిగే పరిశోధనలకు మరింత బలోపేతం చేసే విధంగా విభిన్న పరిశ్రమలతో భాగస్వామ్యం చేస్తూ చైర్ ప్రొఫెసర్ లు ఏర్పాటు చేసున్నారు. ఇప్పటికే ఏయూలో పదుల సంఖ్యలో చైర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు అవుతున్నాయి. తాజాగా ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఒకేరోజుఒకేరోజు మూడు చెయిర్ ప్రొఫెసర్‌లు అందాయి. ఏయూ చేపడుతున్న కార్యక్రమాలు, నవ్య ఆలోచనలతో పనిచేస్తున్న విధానం చూసిన పరిశ్రమల నిర్వాహకులు స్వచ్ఛందంగా ఏయూలో చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం జరుగుతోంది.ఏయూ పూర్వవిద్యార్థుల సంఘం వార్షిక సమావేశానికి ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్‌రెడ్డి చైర్‌ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేయాలని సూచించారని, అమెరికాలో చైర్ ప్రొఫెసర్‌లు ఉంటారని, అదే విధంగా వర్సిటిలో ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి తెలిపారు. ఈనేపథ్యంలో ఏయూలో చైర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇదే సమయంలో చెయిర్ ప్రొఫెసర్‌ల ఏర్పాటుపై ఒక భరోసాను సైతం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించను న్నారని తెలిపారు. మూడు సంవత్సరాలు పరిశ్రమలు ఏయూకు చెయిర్ ప్రొఫెసర్‌ను అందిస్తే, మరో మూడు సంవత్సరాలు దానిని కొనసాగించడానికి అవసరమైన సహకారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. ఈ నిర్ణయం ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మరింత శక్తిని, ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యమంత్రి మాటలను స్వీకరించిన ఏయూ అధికారులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తున్నారు. ప్రధానంగా పరిశ్రమల అవసరాలు, సమస్యలు గుర్తిస్తూ వాటికి పరిష్కారాలు చూపే విధంగా చెయిర్ ప్రొఫెసర్ పనిచేయడం జరుగుతుంది. పరిశ్రమల ఆకాంక్షలను చేరుకునే విధంగా ఇవి పనిచేయడం ఎంతో అవసరం. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతో శ్రమించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఏయూలో ఏర్పాటైన డిపిఐఐటి-ఐపిఆర్ చెయిర్ నిర్దేశిత లక్ష్యాలను అధిగమిస్తూ పనిచేస్తోంది. ఐపిఆర్ చెయిర్ సామర్ధ్యాలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం సైతం ఏయూను ఐపిఆర్‌కు నోడల్ ఏజన్సీగా నియమించింది.

**వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్‌లకు అంగీకార పత్రం ఇస్తున్న సింబియాసిస్ టెక్నాలజీస్ మేనేజింగ్ పార్టనర్ ఓ. నరేష్‌కుమార్, లీ ఫార్మా లిమిటెడ్ డైరెక్టర్ ఎ. లీలా రాణి మాప్ ఎవెన్యూ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎ. మన్‌మోహన్ (రామకృష్ణ)**

## సింబయాసిస్ టెక్నాలజీస్ ఉత్తమ ఏనిమేషన్ సంస్థ




### సింబయాసిస్ టెక్నాలజీస్ గురించి

విశాఖపట్నం రుషికోండలో సింబయాసిస్ టెక్నాలజీస్ కంప్యూటర్ సపోర్ట్ సర్వీస్ ను నిర్వహిస్తుంది. బెస్ట్ ఏనిమేషన్ సంస్థగా దేశంలోనే ప్రాముఖ్యత కల్గిఉంది. విశాఖలో ఉన్న ఈ సంస్థ ఇంజనీరింగ్ సర్వీస్,ఇన్నోవేషన్ సోల్యూషన్స్ ప్రాజెక్టులు, ఏనిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్, టుడి, త్రీ డి ఏనిమేషన్, కాన్సప్ట్ ఆర్స్, టెస్టింగ్ సర్వీస్, పబ్లిక్ సర్వీస్ డవలప్ మెంట్ ఎనాల్సిస్ ప్రపంచ వ్యాప్తంగా ఖాతాదారులకు అధిక నాణ్యత సేవలు పరిష్కారాలు అందిస్తుంది. సింబియోసిస్ టెక్నాలజీస్ అభివృద్ది కేంద్రం యుఎస్ లో ను ఇండియాలోను ఉన్నాయి. అధిక పనితీరు భద్రతతో ఎండ్ టెక్నాలజీ సోల్యూషన్ లకు వినూత్నమైన తక్కువ ఖర్చుతో కూడిన ముగింపును అభివృద్ధి చేయడ్ టెక్నాలజీ లక్ష్యంగా ఉంది. సింబయాసిస్ ఎల్లప్పుడు అత్యధిక నాణ్యత గల ఆఫ్ షోర్ డెవలప్ మెంట్ సేవలను అందించడం జరుగుతుంది. వినియోగదారుల అవసరాలను తీర్చడం కోసం అద్భుతమైన ఫలితాలను అందించడం సింబయాసిస్ టెక్నాలజీస్ కృషిచేస్తుంది. సింబయాసిస్ టెక్నాలజీస్ ఆర్థిక సేవలు, రిటైల్ పంపిణీ, తయారీ, యానిమేషన్, హెల్త్‌కేర్ పబ్లిక్ సెక్టార్, టెల్కో యుటిలిటీస్ రవాణా వంటి వివిధ పరిశ్రమలలో క్లయింట్‌ల స్పెక్ట్రమ్‌కు సేవలను అందిస్తూ మంచి కార్పోరేట్ సంస్థ ప్రపంవ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.

### ఏయూ లో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు

ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ఏయూ లో చైర్ ప్రొఫెసంర్ ఏర్పాటు చేయాలని ఇటీ వల సింబయాసిస్ టెక్నాలజీస్ సంస్థ మేనేజింగ్ పార్టనర్ ఓ.నరేష్ కుమార్ కు ప్రతిపాధనలు చేసారు. ఈ నేపధ్యంలో ఏయూలో 'సింబయాసిస్ టెక్నాలజీస్' పేరుతో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయడానికి ఆయన ముందుకు వచ్చి ఈనెల24 చైర్ ప్రోఫెసర్ ఏర్పాటు అంగికారం తెలుపుతూ ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ నకు అధికారిక లేఖను అందజేశారు.

## 25ఏళ్లుగా సేవలందిస్తున్న లీ ఫార్మ లిమిటెడ్ కంపెనీ

### లీఫార్మా గురించి

ఆంధ్రవిశ్వవిద్యాలయంకు చైర్ ప్రొఫెసర్ అందిస్తున్నా లీ ఫార్మా ప్రారంబించి 25 ఏళ్లు అయింది. ఆళ్ల వెంకటరెడ్డి, బార్య ఆళ్ల రత్నకుమారి కోన్నిఏళ్ల పాటు పార్మాలో పనిచేసి ఈ లీ ఫార్మాను స్థాపించారు. ప్రస్తుతం లీఫార్మ డైరెక్టర్ ఏ. లీలారాణి పేరెంట్స్, ఇప్పటికీ మేనేజింగ్ డైరెక్టర్ గా ఆళ్ల వెంకటరెడ్డి వ్యవహరిస్తున్నారు. ఈ ఫార్మాలో హైదరాబాద్‌లో రెండు యూనిట్లు, విశాఖపట్నంలో రెండు యూనిట్లు పనిచేస్తున్నాయి. ఈ నాల్గు యూనిట్లలలో 3 వేల మంది ఉద్యోగులు ఉన్నారు. లీ ఫార్మాలో జనరిక్ ఔషధాలుతోపాటు ఎపిఐ,తదితర ప్రోడక్ట్సను ఉత్పత్తి చేసి ప్రపంచ వ్యాప్తంగా 45 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని డైరెక్టర్ లీలా రాణి తెలిపారు. వృద్ధి రేటులు గ్లోబల్ మార్కెట్‌లో ప్రముఖ స్థానాన్ని సాదించారు. ప్రపంచ స్తాయిలో అభివృద్ది చెందాలనే ఉద్దేశ్యంతో నాణ్యమైన ఉత్పత్తులుకు ప్రాధాన్యత కల్పిస్తున్నారు.




### ఏయూ లో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని లీ ఫార్మ లిమిటెడ్ డైరెక్టర్ ఏ. లీలారాణికి ఇటీవల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ప్రతిపాధనలు పంపారు. ఈ సందర్భంగా లీ ఫార్మ లిమిటెడ్ డైరెక్టర్ ఏ.లీల రాణి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ను రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ తోను ఈనెల 24 న వీసీ ఛాంబర్‌లో సమావేశమయ్యారు. ఏయూ లో తమ సంస్థ తరపున చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని డైరెక్టర్ లీలారాణి ప్రతిపాదించగా ఏయూ వీసీ, రిజిస్ట్రార్ అంగీకారం తెలిపారు.అనంతరం చైర్ ప్రోఫెసర్ ఏర్పాటు కు లీరా రాణి లేఖను ఏయూ అదికార్లుకు అందించారు. కార్యక్రమంలో ఏయూ అకడమిక్ సెనేట్ సభ్యులు కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణంలో మేటి మాప్ ఎవెన్యూ కంపెనీ




### మాప్ ఎవెన్యూ సంస్థ గురించి

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి చైర్ ప్రొఫెసర్ అందించిన మాప్ ఎవెన్యూ సంస్థ రాష్ట్రంలో గుర్తింపు పోందిన సంస్థ 2014 లో ఏయూ పూర్వ విద్యార్థి ఎ. రామకృష్ణ స్థాపించారు. పారిశ్రామిక ఎన్ఐసి, ఎస్ఐసి కోడ్ తో కూడిన ఎంసిఎ ప్రొవైడర్ కంపెనీ గల ఈ సంస్థ విశాఖలో వివిధ భవనాలు నిర్మించి మంచి లీడింగ్ కంపెనీగా మాప్ ఎవెన్యూ నిల్చింది.

### ఏయూ లో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చైర్ ప్రొఫెసర్ ఏర్పాటు చేయాలని వివిధ సంస్థలకు ఇటీవల ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ ప్రతిపాధనలు పంపారు. ఈ నేపద్యంలో చైర్ ప్రొపెసర్ ఏర్పాటుకు మాప్ అవెన్యూ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.మన్మోహన్ (రామకృష్ణ) అంగీకారం తెలుపుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ కు లేఖను గురువారం అందించారు. ఈ చైర్ ప్రొఫెసర్ ఏయూలో శ్రీమతి షేక్ సైదూన్ మసూమ బేగం పేరుతో చెయిర్ ప్రొఫెసర్ ఏర్పాటు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ లు అంగీకరించి త్వరలో చైర్‌ప్రొఫెసర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాప్ అవెన్సూ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏ. మన్మోహన్ (రామకృష్ణ) ఏయూ పూర్వ విద్యార్థిగా ఏయూకు సేవ చేసే అవకాసం కల్పించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు.

# ఘనంగా ఫార్మా డి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు




ఏయూ న్యూస్, నవంబర్ : ఏయూ. కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నవంబర్ 19న ఏయూ అంబేద్కర్ అసెంబ్లీ హాల్‌లో 2016–2022 బ్యాచ్ ఫార్మా డి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎయు ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వై.రాజేంద్రప్రసాద్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో ఇండియన్ ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ టి.వి.నారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఫార్మసీ ప్రాక్టీస్ ప్రాముఖ్యత, భవిష్యత్తు గురించి ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా ఫార్మ్.డి ప్రోగ్రామ్ పరిధిని తెలియజేశారు. ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్, స్నాతకోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. 2016–2022 బ్యాచ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సర్టిఫికేట్లను డాక్టర్ టి.వి. నారాయణ, ప్రొఫెసర్ వి.కృష్ణమోహన్ పంపిణీ చేశారు. స్నాతకోత్స వానికి రిటైర్డ్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థు ల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు

# ఉమ్మడి విశాఖ జిల్లా అథ్లెటిక్ సెలక్షన్స్




ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ క్రీడా మైదానంలో నవంబర్ 22న ఉమ్మడి విశాఖ జిల్లా అథ్లెటిక్ సెలక్షన్ ట్రయల్స్ నిర్వహించారు. విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ – 14, అండర్ – 17 బాలుర, బాలికల అథ్లెటిక్స్ ఎంపిక జరిగింది. ఈ ఎంపికలో ఉమ్మడి విశాఖ జిల్లా(విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల) పరిధిలోని సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఎ. గౌరీ శంకర్ రావు పాల్గొని క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. క్రీడలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సీహెచ్ వెంకటరెడ్డి, అనకాపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. శేఖర్, అల్లూరి సీతారామరాజు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. సూరిబాబు, విశాఖజిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రెసిడెంట్ కె. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ ఆధ్వర్యంలో ఆటిజంపై అవగాహన సదస్సు






ఏయూ న్యూస్, నవంబర్ : డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వర్క్ ఆధ్వర్యంలో ఆటిజం లక్షణాలు, నివారణ చర్యలు, సోషల్ వర్క్ పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోషల్ వర్క్ విభాగాధిపతి డాక్టర్ ఎస్. హారనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ బి. సాయిలక్ష్మి(రిటైర్డ్), ఎడిషనల్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ కస్టమ్స్ డాక్టర్ కె.వి. మోహన్‌రావు, డాక్టర్ భాస్కరబట్ల పాల్గొన్నారు. పిల్లల్లో తొలి రెండు సంవత్సరాలలో ఈ ఆటిజం వ్యాదిని గుర్తించి సరైన చికిత్స అందజేస్తే కొంత వరకూ వ్యాధి పెరుగుదలను నివారించ వచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముందుగా ఈ వ్యాధిని పిల్లల్లో, విద్యార్థుల్లో గుర్తించి, సకాలంలో వివిధ థెరఫీల ద్వారా వ్యాధిని నివారించవచ్చున్నారు. ఇందుకు సోషల్ వర్క్ విద్యార్థులు సమాజంలో అవగాహన కల్పించి తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని నింపి వారి పిల్లలను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చి దిద్దడంలో ప్రముఖ పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

### డాక్టర్ వి.ఎస్. కృష్ణ గ్రంథాలయంలో

# గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు




ఏయూ న్యూస్, నవంబర్ : డాక్టర్ వివిస్ కృష్ణ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభోత్సవం నుంచి ముగింపు వరకూ జరిగిన వివిధ కార్యక్రమాలను స్కోర్ చేయడం ద్వారా చీఫ్ లైబ్రేరియన్ వాల్డెక్టరీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్, శ్రీ.ప్రొ.పి.వి. జి.డి. ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్‌ను ఘనంగా సత్కరించారు. భవిష్యత్‌లో మంచి వ్యక్తులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న లైబ్రరీ ఎకోసిస్టమ్‌పై ఆయన మాట్లాడారు. లైబ్రరీ లేని విద్యా సంస్థలు లేవని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారాలని సూచించారు. కేయూ లైబ్రరీ అభివృద్ధికి బెంచ్‌మార్క్‌గా భారత దేశంలోని ఐఐఎంలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల నుండి విభిన్న లైబ్రరీ వ్యవస్థలను హైలైట్ చేసారు. అతను తాళపత్రాల డిజిటలైజేషన్ మరియు డిజిటలైజేషన్‌కు సంబంధించిన వాస్తవాలను కూడా ప్రస్తావించారు.

### ఏయూను సందర్శించిన శ్రీ కనకమహాలక్ష్మి

# దేవస్థానం ఛైర్‌పర్సన్ కొల్లి సింహాచలం

**మార్గశిర మాసోత్సవాలకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డికి ఆహ్వానం**




ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్ర విశ్వ కళా పరిషత్‌ను శ్రీకనకమహాలక్ష్మి దేవస్థానం ఛైర్‌పర్సన్ కొల్లి సింహాచలం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, మార్గశిర మాసోత్సవాలకు హాజరై శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారిని దర్శించుకోవలసిందిగా కోరారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం




ఏయూ న్యూస్, నవంబర్ : ఆంధ్రా యూనివర్సిటీ ఐఏఎస్ఇ ఉన్నత భారత అభియాన్ యూనివర్సిటీ సెంటర్ తరపున విప్వ ఆయుర్వేద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యనారాయణ పట్నాయక్, డాక్టర్ శశీ తివారీ, డాక్టర్ నందిని నిర్వహించిని వైద్య శిబిరంలో ఉచిత మందులు పంపినీ చేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, ప్రిన్సిపాల్ ఆచార్య శోభశ్రీ, డాక్టర్ కృష్ణమంజరి పవార్, ఇసి మెంబర్ డాక్టర్ నాగరాజకుమారి, డాక్టర్ నాగరాజు, యూబీఎ ప్రాంతీయ సంచాలకులు డాక్టర సోనీ హవీల, యు.బ.ఎ కోఆర్డినేటర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధించాలనే తపన యువతను నడిపిస్తుంది





## ఏయూలో ప్రారంభమైన విఎల్ఎస్ఇ సింపోజియం 2022

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ న్యూస్, నవంబర్ : నూతన ఆవిష్కరణ చేయాలని, నవ్య ఆలోచనలతో పనిచేయాలనే తపన యువత సొంతమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ జువాలజీ విభాగంలో టికాబ్స్-ఇ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విశాఖ లైఫ్‌సైన్సెస్- ఎంటర్‌ప్యూనర్‌షిప్ (విఎల్ఎస్ఇ) సింపోజియం 2022ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జీవశాస్త్రాలలో పరిశోధనలు ఎంతో కీలకమన్నారు. యువతను ప్రోత్సహించడం, వారిని ఎంటర్‌ప్యూనర్స్‌గా తీర్చిదిద్దడం లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏయూలో వృక్ష, జీవ శాస్త్ర విభాగాలకు పూర్వ వైభవం తెస్తున్నామన్నారు. ఈ విభాగాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఉపాధి అవకాశాలను అందుకోవడం జరిగిందన్నారు. కమర్షియల్ పేటెంట్‌లను సాధించే దిశగా టికాబ్స్-ఇ సంస్థ కృషిచేస్తోందన్నారు. ఏయూ పూర్వ విద్యార్థి రవి కిరణ్ చేస్తున్న కృషి అభిలషనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, జువాలజీ విభాగాధిపతి ఆచార్య జానకీరామ్, టికాబ్స్-ఇ నిర్వాహకులు యేడిది రవి కిరణ్, డాక్టర్ రమేష్ బాబు తదితరులు ప్రసంగించారు.








## సమున్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

### యువత తలచుకుంటే సాధ్యం కానిది లేదు

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి

ఏయూ న్యూస్, నవంబర్ : సమున్నత లక్ష్యాల తో యువత ముందుకు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శనివారం ఏయూ స్టాటస్టిక్స్ విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన మౌళిక సదుపాయాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థినులతో కలసి లేడీస్ వెయిటింగ్ హాల్‌ను ప్రారంభింపచేసారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భారత దేశానికి విలువైన సంపదగా మానవ వనరులు నిలుస్తాయన్నారు. ప్రపంచ దేశాలలో వృద్ధుల సంఖ్య పెరుగుతోందని, దీనికి భిన్నంగా భారత్‌లో యువత సంఖ్య పెరుగుతుండటం దేశానికి పెద్ద సంపదగా నిలుస్తుందన్నారు. విజయగాధలను పరిశీలిస్తే మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవే అధికంగా ఉంటాయన్నారు. విద్యార్థులకు అవసరమైన మార్గదర్శకం అందిస్తూ, వారిని వెన్నుతట్టి ప్రోత్సహించడం ఆచార్యుల ప్రధాన కర్తవ్యమన్నారు. సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఏయూ స్టాటస్టిక్స్ విభాగం అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. విద్యార్థులను నిష్ణాతులుగా తీర్చిదిద్దుతూ అత్యుత్తమ ఉపాధి అవకాశాలను అందించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. విభాగాధిపతి ఆచార్య బి.మునిస్వామి మాట్లాడుతూ పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా విభాగంలో మౌళిక సదుపాయాల కల్పన చేసిన ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఇంచార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422